మార్క్‌ఫెడ్ చైర్మన్ పదవిపై సస్పెన్స్

హైదరాబాద్, మార్చి 11(నమస్తే తెలంగాణ): మార్క్‌ఫెడ్ చైర్మన్ పదవీ కాలం పొడిగింపుపై గందరగోళం నెలకొన్నది. ప్యాక్స్ చైర్మన్ల పదవీకాలాన్ని పొడిగించిన ప్రభుత్వం.. వారి ద్వారా ఎన్నికైన మార్క్‌ఫెడ్ చైర్మన్ పదవీకాలాన్ని మాత్రం పొడిగించలేదు. దీంతో మార్క్‌ఫెడ్ చైర్మన్ మార గంగారెడ్డి ఆ పదవిలో కొనసాగుతున్నారా, లేదా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఈ పదవి కోసం కాంగ్రెస్‌కు చెందిన ఓ నేత ప్రయత్నిస్తున్నట్టు తెలుస్తున్నది. ప్రస్తుత చైర్మన్ గంగారెడ్డి బీఆర్‌ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరారు. ఈ ఇద్దరి మధ్య పోటీ నెలకొన్నట్టు సమాచారం.

డ్రగ్స్ నిర్మూలనే లక్ష్యంగా పని చేద్దాం

ఎక్సైజ్ డైరెక్టర్ వీ బీ కమలాసన్‌రెడ్డి

హైదరాబాద్, మార్చి 11 (నమస్తే తెలంగాణ) : డ్రగ్స్, గంజాయి, నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్, నాటుసారా నిర్మూలన కోసం నిరంతరం కృషి చేయాలని ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ వీ బీ కమలాసన్ రెడ్డి సిబ్బందికి సూచించారు. అబ్కారీ భవన్‌లో మంగళవారం తెలంగాణ ఎక్సైజ్‌లో వివిధ విభాగాల్లో ప్రతిభ కనబరిచిన వారికి క్యాష్ రివార్డులు అందించారు.

రేవంత్ పిటిషన్లపై కౌంటర్లు వేయండి

హైకోర్టు ఆదేశం

హైదరాబాద్, మార్చి 11 (నమస్తే తెలంగాణ): జన్వాడ ఫాంహౌస్‌ను డ్రోన్‌తో చిత్రీకరించారంటూ నమోదైన కేసుతోపాటు ఎల్బీనగర్ కోర్టులో పెండింగ్‌లో ఉన్న ఎస్సీ, ఎస్టీ కేసును కొట్టివేయాలని కోరుతూ సీఎం రేవంత్ దాఖలు చేసిన పిటిషన్లపై కౌంటర్లు దాఖలు చేయాలని హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. రేవంత్ పిటిషన్లపై జస్టిస్ కే లక్ష్మణ్ మంగళవారం మరోసారి విచారణ చేపట్టారు. డ్రోన్ కేసులో నమోదు చేసిన ఐదుగురు సాక్షుల వాంగ్మూలాలను సమర్పించాలని పీపీ పల్లె నాగేశ్వరరావుకు ఆదేశాలు జారీ చేశారు. ఎస్సీ, ఎస్టీ కేసును కొట్టివేయాలన్న పిటిషన్‌పై కూడా కౌంటర్ దాఖలు చేయాలని స్పష్టం చేసి, తదుపరి విచారణను ఈ నెల 19కి వాయిదా వేశారు.

జీవన్‌రెడ్డి బెయిలుపై ముగిసిన వాదనలు

హైదరాబాద్, మార్చి 11 (నమస్తే తెలంగాణ): రంగారెడ్డి జిల్లా ఈర్లపల్లిలో 20 ఎకరాల భూమికి సంబంధించిన వివాదంపై చేవెళ్ల, మోకిలా పోలీస్ స్టేషన్లలో నమోదైన కేసుల్లో ముందస్తు బెయిలు కోసం మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి, ఆయన భార్య రజిత, తల్లి రాజుబాయి దాఖలు చేసుకున్న పిటిషన్లపై మంగళవారం హైకోర్టులో వాదనలు ముగిశాయి. దీంతో తీర్పును రిజర్వు చేస్తున్నట్టు జస్టిస్ కే లక్ష్మణ్ ప్రకటించారు.

5 లక్షల మందికి రాజీవ్ యువవికాసం

హైదరాబాద్, మార్చి 11 (నమస్తే తెలంగాణ): రాజీవ్ యువవికాసం ద్వారా రాష్ట్రంలోని 5 లక్షల మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నిరుద్యోగ యువతీ యువకులకు రూ.6 వేల కోట్లతో స్వయం ఉపాధి పథకాలను అందిస్తామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. హైదరాబాద్ కోఠిలోని వీరనారి చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీలో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. వీరనారి చాకలి ఐలమ్మ యూనివర్సిటీ నిర్మాణానికి ప్రభుత్వం రూ.540 కోట్లు కేటాయించినట్టు వెల్లడించారు.

పెండింగ్ సరెండర్స్ ఎప్పుడిస్తారు?

'భద్రత' మీటింగ్‌లో పోలీసుల ప్రశ్నల వర్షం

హైదరాబాద్, మార్చి 11 (నమస్తే తెలంగాణ): పెండింగ్‌లో ఉన్న టీఏలు, డీఏలు, సరెండర్స్ ఎప్పుడిస్తారో చెప్పాలని పోలీసులు డీజీపీ జితేందర్‌ను కోరారు. తమ ఆరోగ్య భద్రతకు భరోసా లేకుండా పోయిందని, నెట్‌వర్క్ ఆస్పత్రుల్లో సరైన వైద్యం లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసుల భద్రతకు సంబంధించి మంగళవారం డీజీపీ కార్యాలయంలో వార్షిక సమావేశం జరిగింది. అన్ని యూనిట్లు, విభాగాల సభ్యులు ఈ సమావేశానికి హాజరై పోలీసుల సమస్యలను డీజీపీకి ఏకరువు పెట్టారు. పిల్లల చదువులు, వివాహాలు, ఇతర అవసరాలకు లోన్లు పెట్టుకున్నా సరైన సమయానికి రావడం లేదని, ఆరోగ్య భద్రత పథకం కింద పోలీసులను నెట్‌వర్క్ ఆస్పత్రుల్లో అడ్మిట్ చేసుకోవడం లేదని వాపోయారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే ప్రభుత్వంపై పోలీసుల్లోనే వ్యతిరేకత వస్తుందని డీజీపీ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై డీజీపీ స్పందిస్తూ తగినంత బడ్జెట్ లేకపోవడమే ఈ సమస్యలకు కారణమని, సీనియార్టీ ప్రకారం లోన్లు ఇస్తున్నామని చెప్పినట్టు సమాచారం.



యాదగిరిగుట్టకు ఐఎస్‌వో సర్టిఫికెట్

యాదగిరిగుట్ట, మార్చి 11 : యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి దేవస్థానానికి ఐఎస్‌వో 9000:2015 సర్టిఫికెట్ లభించింది. గుట్ట దేవస్థానంలో అత్యుత్తమమైన ఆధ్యాత్మిక సేవలు, అభ్యాసానికి అనుకూలమైన స్థలంతోపాటు, నాణ్యమైన నిర్వహణ, దేవుడికి నైవేద్యం, ప్రసాదం శుభ్రతతో ఉందని హెచ్‌వైఎం అంతర్జాతీయ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ జనరల్ మేనేజర్ అధినేత శివయ్య తెలిపారు. సంస్థ అధినేత చేతుల మీదుగా యాదగిరిగుట్టలో మంగళవారం రాష్ట్ర దేవదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజారామయ్యర్ సర్టిఫికెట్‌ను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేవస్థానం ప్రసాదం తయారీ, పంపిణీలో అత్యుత్తమ నాణ్యతా ప్రమాణాలను పాటించడంతో పాటు భక్తులకు భద్రంగా, పరిశుభ్రంగా అందిస్తున్నామని తెలిపారు.

హైకమాండ్‌లో 'కమీషన్ల' కలవరం!

- 20 శాతం కమీషన్ల గొడవపై అధిష్ఠానం ఆగ్రహం
- చిల్లర గొడవలతో కంపు లేపుతున్నారని మండిపాటు
- ఈ లొల్లితో ఫండింగ్‌కు ఎవరైనా ముందుకొస్తారా?
- సైలెంట్‌గా చేయాల్సిన పనులను బజారుకీడుస్తరా?
- 'ఆక్సిజన్' ఆగితే ఎట్లా? పార్టీ ప్రయోజనాలు పట్టవా?
- దేశంలో పార్టీ నడిచేదే తెలంగాణ అండతో
- లొల్లులతో అంతా చెడగొడతరా? అంటూ అక్షింతలు
- కమీషన్లు, కాంట్రాక్టర్ల లొల్లిపై పార్టీ పెద్దల ఆగ్రహం

హైదరాబాద్, మార్చి 11(నమస్తే తెలంగాణ): తెలంగాణలోని ప్రభుత్వంలో 'బిల్లుల చెల్లింపుల్లో 20 శాతం కమీషన్ వసూళ్ల లొల్లి' కాంగ్రెస్ అధిష్ఠానాన్ని కలవరపెడుతున్నదా? ఈ ప్రభావం ఫండింగ్‌పై పడుతుందని ఆందోళన చెందుతున్నదా? చిల్లర గొడవలతో పార్టీకి తెలంగాణ నేతలు నష్టం చేస్తున్నారని భావిస్తున్నదా? పార్టీని సాకాల్సిన తెలంగాణలో తాజాగా నెలకొన్న ఈ పరిస్థితులు హై కమాండ్‌కు ఆందోళన కలిగిస్తున్నయా? అంటే ఈ ప్రశ్నలకు వర్గాల నుంచి 'అవును' అనే సమాధానాలే వినిపిస్తున్నాయి. బిల్లుల చెల్లింపునకు సంబంధించి ఈ నెల 7న సచివాలయంలో ఆర్థిక మంత్రి చాంబర్ ఎదుట కాంట్రాక్టర్లు ధర్నాచేశారు. తమకు బిల్లులు చెల్లించడం లేదని, అడిగితే 20 శాతం కమీషన్ డిమాండ్ చేస్తున్నారని బహిరంగంగానే చెప్పారు. దీంతో ఈ వ్యవహారం రాష్ట్రంలో సంచలనంగా మారింది. బిల్లుల చెల్లింపునకు ప్రభుత్వం కమీషన్లు వసూలు చేస్తున్నదనే ఆరోపణలు, ఇది కమీషన్ల సర్కారు అనే విమర్శలు వెల్లువెత్తాయి.

అధిష్ఠానం ఉలికిపాటు?

తెలంగాణ సచివాలయంలో జరిగిన '20 శాతం కమీషన్ల లొల్లి'తో ఢిల్లీలోని అధిష్ఠానం ఉలిక్కిపడ్డట్టు పార్టీలో జోరుగా చర్చ జరుగుతున్నది. 20 శాతం కమీషన్ ఆరోపణలతో తెలంగాణ నుంచి ఢిల్లీకి అందే ఫండింగ్‌లో కోత పడుతుందేమోననే ఆందోళనలో ఉన్నట్టు చర్చ జరుగుతున్నది. వాస్తవానికి దేశంలో పార్టీ మూడు రాష్ట్రాల్లోనే అధికారంలో ఉన్నది. ఇందులో హిమాచల్‌ప్రదేశ్ నుంచి ఎలాంటి సహకారం అందే పరిస్థితి లేదు. కర్ణాటకలో ఇప్పటికే రచ్చరచ్చ అయింది. ఇలాంటి పరిస్థితుల్లో పార్టీ మొత్తం తెలంగాణపైనే ఆశలు పెట్టుకున్నదనే వాదనలు న్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో రాష్ట్రంలోని ప్రభుత్వంపై ఆరోపణలు రావడంపై అధిష్ఠానం ఆందోళన చెం దుతున్నట్టు తెలిసింది. ఈ ఆరోపణలు ఇలానే కొనసాగితే పార్టీకి తీవ్ర నష్టం తప్పదనే భావనలో ఉన్నట్టు సమాచారం. ఇదే జరిగితే పార్టీకి తెలంగాణ నుంచి వచ్చే 'ఆక్సిజన్' ఆగిపోతుందని, పార్టీని నడిపడం ఎలాగన్న ఆందోళనలో అధిష్ఠానం పెద్దలు ఉన్నట్టుగా ఢిల్లీ మీడియా వర్గాల్లో చర్చ జరుగుతున్నది. అప్రతిష్ట సంగతి పక్కన పెడితే వనరుల సమీకరణ ఎలాగన్న టెన్షన్‌లో ఉన్నట్టు చర్చ నడుస్తున్నది.

గుట్టుగా చేయాల్సిన దాన్ని కంపు చేస్తరా?

బిల్లుల చెల్లింపుల్లో శాఖకో రేటు, పనికో రేటు ఫిక్స్ చేసినట్టుగా విమర్శలు వినిపిస్తున్నాయి. కమీషన్ లేనిదే పైసా పని కావడం లేదనే ఆరోపణలు గుప్పుమంటున్నాయి. ఈ ఆరోపణలకు బలం చేకూర్చేలా నేరుగా కాంట్రాక్టర్లే సచివాలయం సాక్షిగా ధర్నా చేయడం, 20 శాతం కమీషన్ డిమాండ్ ఆరోపణలు చేయడం పార్టీలో తీవ్ర రచ్చకు దారితీసింది. ఈ విషయంలో రాష్ట్ర నేతలపై అధిష్ఠానం తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేసినట్టు తెలిసింది. ఢిల్లీ నుంచి రాష్ట్రంలోని పలువురు కీలక నేతలకు ఫోన్లలోనే వా యింపులు నడిచినట్టు పార్టీలో ప్రచారం జరుగుతున్నది. 'గుట్టు చప్పుడు కాకుండా చేయాల్సిన పనిని కంపు చేస్తారా?.. మీ చిల్లర గొడవలతో రచ్చ చేస్తున్నరు.. మీకెవరికీ పార్టీ ప్రయోజనాలు పట్టవా?' అంటూ తీవ్రంగా అసహనం వ్యక్తం చేసినట్టు తెలిసింది. వచ్చే మూ డేండ్లు పార్టీని ఆదుకుంటుందనుకున్న తెలంగాణలో ఈ విధంగా రచ్చ చేస్తే ఎలాగని ప్రశ్నించినట్టు సమాచారం. పార్టీ మొత్తం తెలంగాణ, హైదరాబాద్ పైనే ఆశలు పెట్టుకున్నదని, ఇలాంటి సమయంలో బహిరంగంగా.. అదీ విచ్చలవిడిగా వసూళ్లు చేయడం ఏమిటని నిలదీసినట్టు తెలిసింది. ఈ రచ్చ కారణంగా పార్టీకి వనరుల సమీకరణపై పడే ప్రభావాన్ని ఎవరు భర్తీ చేస్తారంటూ నిలదీసినట్టు సమాచారం. గొడవల కారణంగా పార్టీకి వనరులు సమకూర్చేందుకు ఎవరూ ముందుకొచ్చే పరిస్థితి లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేసినట్టు చర్చనడుస్తున్నది.



కర్ణాటక మాదిరిగానే తెలంగాణలోనూ బద్నాం

గతంలో కర్ణాటకలో బీజేపీ ప్రభుత్వం 30%, 40 % కమీషన్లతో బద్నామైన విషయాన్ని అధిష్ఠానం పెద్దలు తెలంగాణ కాంగ్రెస్ నేతలకు గుర్తు చేసినట్టు తెలిసింది. ఇప్పుడు కర్ణాటక మాదిరిగానే తెలంగాణలోనూ బద్నామైతున్నామని ఆగ్రహం వ్యక్తం చేసినట్టు సమాచారం.

కాంట్రాక్టర్ల వెనుక ఉన్నదెవరు?

ఇటీవల జరిగిన కాంట్రాక్టర్ల కమీషన్ల ఆరోపణలు, ధర్నా వెనుక ప్రభుత్వంలోని కీలక వ్యక్తులు ఉన్నట్టుగా పార్టీలో అనుమానాలు వ్యక్తమవుతున్నట్టు తెలిసింది. ముఖ్యనేతకు సంబంధించిన వ్యక్తులు కాంట్రాక్టర్ల వెనక ఉండి వారిని ఎగదోశారనే చర్చ పార్టీలో, సచివాలయ వర్గాల్లో జోరుగా జరుగుతున్నది. లేనిపక్షంలో కాంట్రాక్టర్లు ఒకేసారి గుంపుగా వచ్చి అది కూడా సచివాలయంలో డిప్యూటీ సీఎం చాంబర్ ఎదుట ధర్నాకు దిగడం మామూలు విషయం కాదనే చర్చ నడుస్తున్నది. వీరి వెనుకాల కీలక నేతలు లేకుంటే వాళ్లు అంత ధైర్యం చేయబోరనే చర్చ కూడా జరుగుతున్నది. ఈ కమీషన్ల వ్యవహారంపై కొద్ది రోజులుగా పార్టీలోని ముగ్గురు కీలక నేతల మధ్య అంతర్గత పోరు నడుస్తున్నట్టు ప్రచారం జరుగుతున్నది.

గ్రూప్-2 టాపర్‌గా వెంకట హరవర్ధన్

- ఫలితాలు, జీఆర్‌ఎల్‌ను విడుదల చేసిన టీజీపీఎస్సీ
- పురుషులకే తొలి 31 ర్యాంకులు.. 32వ ర్యాంకర్‌గా వినీషారెడ్డి
- మొదటి 500 ర్యాంకుల్లో మహిళలు 48 మందే..

హైదరాబాద్, మార్చి 11 (నమస్తే తెలంగాణ) : గ్రూప్-2 ఫలితాలు, జీఆర్‌ఎల్‌ను టీజీపీఎస్సీ మంగళవారం విడుదల చేసింది. 447.088 మార్కులతో నారు వెంకట హరవర్ధన్ టాప్ స్కోరర్‌గా నిలిచాడు. వడ్లకొండ సచిన్ 444.754 మార్కులతో రెండో ర్యాంకు, 439.344 మార్కులతో బీ మనోహర్‌రావు మూడో ర్యాంకు కైవసం చేసుకున్నారు. ఈ ఫలితాల్లో మహిళలతో పోల్చితే, పురుషులు సత్తాచాటారు. మొదటి 31 మంది టాపర్లు పురుషులు కాగా, 32వ ర్యాంకును మహిళా అభ్యర్థి వినీషారెడ్డి దక్కించుకున్నారు. మొదటి 500 ర్యాంకుల్లో మహిళలు 48 మందే ఉన్నారు. ఓ అభ్యర్థికి సున్నా మార్కులొచ్చాయి. కనిష్ఠంగా ఓ అభ్యర్థి 14.193, మరో అభ్యర్థి 19.246 మార్కులు సొంతం చేసుకున్నారు.

టాప్ -10 ర్యాంకర్లు

ర్యాంకు	పేరు	మార్కులు	క్యాటగిరీ
1	నారు వెంకట హరవర్ధన్	447.088	ఓసీ
2	వడ్లకొండ సచిన్	444.754	ఓసీ
3	బీ మనోహర్‌రావు	439.344	బీసీ-డీ
4	శ్రీరామ్ మధు	438.972	బీసీ-బీ
5	చింతలపల్లి ప్రీతమ్‌రెడ్డి	431.102	ఓసీ
6	అఖిల్ ఎర్రా	430.807	బీసీ
7	గొడ్డేటి అశోక్	425.842	బీసీ-బీ
8	చిమ్మల రాజశేఖర్	423.933	ఓసీ
9	మేకల ఉపేందర్	423.119	బీసీ-డీ
10	కారింగు నరేశ్	422.989	బీసీ-బీ

హోళీ శుభాకాంక్షలతో...
ఈనెల 14న బ్రహ్మాండమైన విడుదల

దేవి 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
SVC ఈశ్వర్ 70 ఎ/సి- అత్తాపూర్ | SVC శివశక్తి 70 ఎ/సి- కాప్రా
SVC సంగీత - ఆర్.సి.పురం | SVC యాదగిరి - సంతోష్‌నగర్
రాజధాని డీలక్స్-దిల్‌సుఖ్‌నగర్ | శ్రీసాయిరాం 70 - మల్కాజిగిరి
ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్
PVR ఆర్.కె - బంజారాహిల్స్
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
PVR నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి
PVR గలేరియా - పంజాగుట్ట
PVR పివిఆర్ - ఎర్రమంజిల్
PVR పివిఆర్ - మూసారంబాగ్
PVR ప్రెస్టన్ ప్రైమ్ - గచ్చిబౌలి
PVR ఐకాన్ - హైటెక్ సిటీ
PVR ATRIUM మాల్ - గచ్చిబౌలి
PVR PRISM మాల్ - గచ్చిబౌలి
Cinépolis లులు మాల్ - కూకట్‌పల్లి
Cinépolis CCPL - మల్కాజ్‌గిరి
Cinépolis డి.ఎల్.ఎఫ్ - ఉప్పల్
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్
Cinépolis సుధ ఎ/సి - శాలిబండ
Cinépolis టిఎన్ఆర్ ఎ/సి - కొంపల్లి
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్
INOX జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ
INOX ఎం.పి.మాల్ - కాచిగూడ
INOX సత్వనెక్లిస్ మాల్స్ - కవాడిగూడ
INOX అశోక ఎ/సి - వై.జంక్షన్
మిరాజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్
మిరాజ్ సినిమాస్ - ఐడిపిఎల్
మిరాజ్ సినిమాస్ - చందానగర్
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
లక్ష్మీనరసింహ - మియాపూర్
AMR ఎఎంఆర్ - మౌలాలి
ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్
ASIAN సినీ స్క్వేర్ - ఉప్పల్
ASIAN ఎం.జె.ఆర్ - నారపల్లి
GPR జిపిఆర్ - కూకట్‌పల్లి
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల
ASIAN ఏషియన్‌రాధిక - కాప్రా
సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి
AMB ఎఎంబి ఎ/సి - గచ్చిబౌలి
ఎఎఎ ఎ/సి - అమీర్‌పేట్
లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట్
విజయలక్ష్మీ - ఎల్‌బినగర్
TIVOLI టివోలి - సికింద్రాబాద్
ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
ASIAN షా కాంప్లెక్స్ - చింతల్
MOVIETIME ఫ్రైమాల్ - సనత్‌నగర్
MOVIETIME ప్లాటినమ్ - గచ్చిబౌలి
ASIAN సినీమార్ట్ - ఆర్.సి.పురం
జెపి ఎ/సి - చందానగర్
విశ్వనాథ్ 70 ఎ/సి - కూకట్‌పల్లి | రంగ 70 ఎంఎం ఎ/సి - జీడిమెట్ల
గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ | సంపూర్ణ 70 ఎ/సి - వనస్థలిపురం
శ్రీరాములు ఎ/సి - మూసాపేట్ | వైజయంతి 70 ఎ/సి - నాచారం
శ్రీకృష్ణ 70ఎంఎం ఎ/సి - ఉప్పల్ | ఏషియన్ ముకుంద్ - మేడ్చల్
తారకరామ 70 ఎ/సి - కాచిగూడ | తాఖ్మూరి 70 ఎంఎం ఎ/సి-ఇసిఐఎల్
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ | విఎల్ఎస్ శ్రీదేవి 70 - చిలకలగూడ
మహాలక్ష్మీ కాంప్లెక్స్ - కొత్తపేట్ | గణేష్ 70 ఎంఎం ఎ/సి - శంషాబాద్
సాయిరంగ 70 ఎ/సి - మియాపూర్ | సంతోష్ 70 ఎ/సి - ఇబ్రహీంపట్నం
బిఆర్ హైటెక్స్ 70 ఎ/సి - మాదాపూర్ | శ్రీప్రేమ 70 ఎ/సి - తుక్కుగూడ
వరంగల్ జిల్లా
రాధిక 70 ఎ/సి - వరంగల్
జెమిని కాంప్లెక్స్ - వరంగల్
పివిఆర్ యస్2 - వరంగల్
అమృత ఎ/సి - హన్మకొండ
ఏషియన్ శ్రీదేవి - హన్మకొండ
SVC సూర్యకళామందిర్ ఎ/సి - మహబూబాబాద్
SVC దేవి ఎ/సి - జనగాం
జయశ్రీ ఎ/సి - నర్సంపేట్
ఖమ్మం జిల్లా
SVC శ్రీతిరుమల - ఖమ్మం
SVC పూర్ణ - కొత్తగూడెం
విజయ్‌భాస్కర్ - భద్రాచలం
సాయిబాలాజీ - సత్తుపల్లి
కరీంనగర్ జిల్లా
మమత ఎ/సి - కరీంనగర్
SVC ప్రతిమా - కరీంనగర్
ముక్తా A2 శ్రీనివాస - కరీంనగర్
ప్యారడైజ్ సినిమాస్ - కరీంనగర్
ఎబిఆర్‌భారత్ - కరీంనగర్
శ్రీనివాస - గోదావరిఖని
బాలాజీ ఎ/సి - జగిత్యాల
శ్రీరామ ఎ/సి - సుల్తానాబాద్
యస్ఆర్ ఎ/సి - మంథని
నిజామాబాద్ జిల్లా
లలితమహల్ - నిజామాబాద్
ఉషాప్రసాద్ - నిజామాబాద్
పివిఆర్ వేణుమాల్ - నిజామాబాద్
పివిఆర్ సినిమాస్ - ఆర్మూర్
వి.శాంతి ఎ/సి - కామారెడ్డి
మహబూబ్‌నగర్ జిల్లా
ఎవిడి తిరుమల కాంప్లెక్స్ - మహబూబ్‌నగర్
SVC రామకృష్ణ - షాద్‌నగర్
రంగ 70 ఎ/సి - కల్వకుర్తి
SVC వెంకటేశ్వర - గద్వాల్
నల్గొండ జిల్లా
SVC నటరాజ్ - నల్గొండ
వెంకటేశ్వర - మిర్యాలగూడ
విట్రోస్ సినీప్లెక్స్ - మిర్యాలగూడ
నవ్య ఎ/సి - సూర్యాపేట్
ఏషియన్ తిరుమల - సూర్యాపేట్
విష్ణురామ్ సినిమాస్ - కోదాడ
శ్రీనివాస ఎ/సి - కోదాడ
ఆదిలాబాద్ జిల్లా
నటరాజ్ డీలక్స్ - ఆదిలాబాద్
SVC జెమిని - మంచిర్యాల
నారాయణ ఎ/సి - నిర్మల్
మెదక్ జిల్లా
సాయిదత్త 35 ఎ/సి - మెదక్
వెంకటేశ్వర ఎ/సి - సిద్దిపేట
సితార 70 ఎ/సి - సంగారెడ్డి
రంగారెడ్డి జిల్లా
శైలజ ఎ/సి - వికారాబాద్
SVC శ్రీతిరుమల - తాండూర్
రాయచూర్
మిరజ్ ఎ/సి - రాయచూర్
మరియు మీ అభిమాన థియేటర్లలో

సీఎం సారూ.. తాగునీరు ఇప్పించండి

- ఆదర్శ పాఠశాల విద్యార్థుల వేడుకోలు
- రంగారెడ్డి జిల్లాలో తాగునీరు కొనుక్కుంటున్న విద్యార్థులు

రంగారెడ్డి, మార్చి 11 (నమస్తేతెలంగాణ) : సీఎం సారూ తాగునీరు ఇప్పించండి అని ఆదర్శ పాఠశాల విద్యార్థులు వేడుకుంటున్న ఘటన రంగారెడ్డి జిల్లా బొంగులూరులో చోటుచేసుకుంది. పాఠశాలలో తాగునీటిసౌకర్యం లేక విద్యార్థులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. విద్యార్థులు స్వయంగా డబ్బులను పోగుచేసుకుని తాగునీరు తెచ్చుకునే పరిస్థితి ఏర్పడింది. ఇబ్రహీంపట్నం మండల ఆదర్శ పాఠశాలను బొంగులూరు ఇందిరమ్మ కాలనీ సమీపంలో నిర్మించారు. గ్రామాల నుంచి వచ్చే విద్యార్థులు బొంగులూరుగేటు వద్ద దిగి మోడల్‌స్కూల్ వరకు నడుచుకుంటూ వెళ్తున్నారు. పాఠశాలకు బస్సు సౌకర్యం లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. సీఎం చొరవ తీసుకుని తాగునీరు అందించాలని విద్యార్థులు కోరుతున్నారు.

రంగారెడ్డి జిల్లా బొంగులూరులో తాగునీటి ప్లాంట్ నుంచి నీటిని డబ్బాల్లో పాఠశాలకు తీసుకెళ్తున్న విద్యార్థులు

ఆర్ఆర్ఆర్‌కు 2 నెలల్లో అనుమతులు

మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి వెల్లడి

హైదరాబాద్, మార్చి 11 (నమస్తే తెలంగాణ): రీజినల్ రింగ్ రోడ్డు (ఆర్ఆర్ఆర్)కు రెండు నెలల్లో అన్ని అనుమతులు ఇస్తామని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ హామీ ఇచ్చినట్టు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి వెల్లడించారు. ఢిల్లీలో మంగళవారం కేంద్ర మంత్రి గడ్కరీతో భేటీ అనంతరం కోమటిరెడ్డి మీడియాతో మాట్లాడారు. ట్రిపుల్ ఆర్‌కు సంబంధించి 95 శాతం భూసేకరణ పూర్తయిందని, క్యాబినెట్ ఆమోదం తర్వాత పరిహారం ఇస్తామని తెలిపారు. హైదరాబాద్-విజయవాడ ఆరు లైన్ల రహదారి నిర్మాణానికి రెండు ప్యాకేజీలుగా టెండర్లు పిలువాలని అధికారులకు ఆదేశాలిచ్చారని తెలిపారు. పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడును కలిసి మామునూరు ఎయిర్‌పోర్ట్ గురించి చర్చించినట్టు తెలిపారు. రెండున్నరేండ్లలో ఎయిర్‌పోర్ట్ నిర్మాణ పనులను పూర్తి చేస్తామని ఆయన హామీ ఇచ్చారని చెప్పారు.

మ్యూటేషన్ కోసం 12వేలు లంచం

ఏసీబీకి చిక్కిన మెదక్ మున్సిపల్ ఆర్ఐ

మెదక్, మార్చి 11 (నమస్తే తెలంగాణ) : మెదక్ మున్సిపల్ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ జానయ్య లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. వివరాల్లోకి వెళ్తే.. మెదక్‌కు చెందిన గెల్లి శైలజ సర్వే నంబర్ 505/1/1/2లో 60 5 గజాల ఓపెన్ ప్లాట్‌ను అక్క పేరు మీద నుంచి తన పేరు మీదకు మ్యుటేషన్ చేయడానికి మెదక్ మున్సిపల్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకుంది. మున్సిపల్ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ఎన్ జానయ్య రూ.20వేలు లంచం డిమాండ్ చేయగా రూ.12వేలకు ఒప్పందం కుదిరింది. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో శైలజ తమ్ముడు శ్రీనివాస్ నుంచి ఆర్ఐ రూ.12 వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. జానయ్యను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలిస్తున్నట్టు ఏసీబీ డీఎస్పీ సుదర్శన్ తెలిపారు.

ఏబీసీ అధికారులకు చిక్కిన మున్సిపల్ ఆర్ఐ జానయ్య

ఏసీబీకి చిక్కిన ఈడబ్ల్యూఐడీసీ డీఈ శంకర్

ఆదిలాబాద్, మార్చి 11(నమస్తే తెలంగాణ): ఆదిలాబాద్ జిల్లా విద్య, సంక్షేమ మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ(ఈడబ్ల్యూఐడీసీ) శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ జిన్నంవార్ శంకర్ మంగళవారం జిల్లా కేంద్రంలోని బాలికల మైనార్టీ రెసిడెన్షియల్ నిర్మాణ సంస్థలో రూ.50 వేలు లంచం తీసుకుంటుండగా అధికారులు పట్టుకున్నారు. రూ. 2కోట్లతో నిర్మించిన బాలికల మైనార్టీ స్కూల్ బిల్డింగ్ కాంట్రాక్టర్ నుంచి డీఈ శంకర్ రూ.2 లక్షలు డిమాండ్ చేశాడు. కాంట్రాక్టర్ అభ్యర్థన మేరకు రూ. లక్షకు ఒప్పందం కుదుర్చుకున్నాడు. మొదటి విడతగా రూ.50 వేలు తీసుకుంటుండగా అధికారులు పట్టుకున్నారు. నిందితుడిని కరీంనగర్ ఏసీబీ కోర్టులో హాజరు పర్చనున్నారు.

పెండింగ్ బిల్లుల కోసం ఒత్తిడి తీసుకురండి

మండలి ప్రతిపక్ష నేత, డిప్యూటీ చైర్మన్‌కు సర్పంచుల జేఏసీ వినతి

హైదరాబాద్, మార్చి11 (నమస్తేతెలంగాణ): మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించేలా శాసనమండలి వేదికగా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని మండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి, డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్‌లను సర్పంచుల జేఏసీ నాయకులు కోరారు. హైదరాబాద్‌లో మంగళవారం వారిని కలిసి వినతిపత్రం అందజేశారు.

పారదర్శకంగా 317 బదిలీలు

ఎస్సీ గురుకుల సొసైటీ సెక్రటరీ వర్షిణి వెల్లడి

హైదరాబాద్, మార్చి11 (నమస్తే తెలంగాణ): జీవో-317 మార్గదర్శకాలను కచ్చితంగా పాటిస్తూ, పారదర్శకంగానే ఎస్సీ గురుకుల సొసైటీలో బదిలీల ప్రక్రియను నిర్వహించామని, ప్రభుత్వ నిబంధనల మేరకే నిర్ణయాలు తీసుకున్నామని సొసైటీ సెక్రటరీ వర్షిణి వెల్లడించారు. ఇష్టారాజ్యంగా బదిలీలను నిర్వహించారని పత్రికల్లో వచ్చిన కథనాలను ఖండించారు. మంగళవారం ప్రకటన విడుదల చేశారు.

బార్ లైసెన్స్ జిరాక్స్‌కు 1,500 లంచం

ఏసీబీకి చిక్కిన ఎక్సైజ్ శాఖ సీనియర్ అసిస్టెంట్

మామిళ్లగూడెం, మార్చి 11 : ఓ బార్‌కు సంబంధించి లైసెన్స్ కాపీల జిరాక్స్ కోసం యజమాని నుంచి లంచం డిమాండ్ చేసిన ఎక్సైజ్ శాఖ సీనియర్ అసిస్టెంట్‌ను ఏసీబీ అధికారులు పట్టుకున్న ఘటన ఖమ్మంలో మంగళవారం చోటు చేసుకుంది. ఏసీబీ డీఎస్పీ రమేశ్ కథనం ప్రకారం.. ఖమ్మంలో బార్ అండ్ రెస్టారెంట్ నిర్వహిస్తున్న ఓ యజమాని తన బార్‌కు లైసెన్స్ కాపీలు జిరాక్స్ కావాలని జిల్లా ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ శాఖ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న భూక్యా సోమ్లానాయక్‌ను సంప్రదించాడు. రూ.1,500 ఇవ్వాలని చెప్పడంతో ఆ మొత్తం ఇచ్చేందుకు బాధితుడు ఒప్పుకున్నాడు. అనంతరం బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించి పరిస్థితిని వివరించాడు. వారు పన్నిన పథకం ప్రకారం తన కార్యాలయంలో రూ.1,500 లంచం తీసుకుంటుండగా అక్కడే మాటువేసిన ఏసీబీ అధికారులు సోమ్లానాయక్‌ను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకొని కేసు నమోదు చేశారు. నిందితుడిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్టు ఏసీబీ డీఎస్పీ తెలిపారు. ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది పని చేసేందుకు లంచం అడిగితే బాధితులు నేరుగా టోల్‌ఫ్రీ నంబర్ 1064లో సంప్రదించాలని సూచించారు.

లంచం తీసుకుంటూ పట్టుబడిన ఎక్సైజ్ శాఖ సీనియర్ అసిస్టెంట్ సోమ్లానాయక్

గ్యాస్ పైసలు పడుతలేవు

- కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యేను నిలదీసిన లబ్ధిదారులు
- బకాయిలు అన్నీ కలిపి ఒకేసారి వస్తాయని చెప్పిన ఎమ్మెల్యే రేవూరి

సంగెం,మార్చి 11: గ్యాస్ పైసలే పడుతలేవు.. ఎన్నిసార్లు దరఖాస్తు ఇచ్చినా పైసలైతే వస్తలేవు సార్.. అని కల్యాణలక్ష్మి లబ్ధిదారులు ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డిని ప్రశ్నించారు. వరంగల్ జిల్లా సంగెం మండల కేంద్రంలోని రైతువేదికలో మంగళవారం కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, సీఎం సహాయనిధి చెక్కులను సంగెం, ఖిలావరంగల్ మండలాల లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాశ్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నదని, ఇందులో ఉచిత బస్సుతో పాటు ఆడపడుచులకు గ్యాస్ పథకం ప్రవేశపెట్టి అమలు చేస్తోందని చెప్పారు. ఈ క్రమంలో గ్యాస్ పైసలు పడుతలేవు అని మహిళలు చెప్పడంతో ఎమ్మెల్యే ఏమైనా టెక్నికల్ ఇబ్బందులు ఉంటే ఎంపీడీవో కార్యాలయానికి వెళ్లాలని సూచించారు. ఎందుకు పడుతలేవు అని ఎంపీడీవో రవీందర్‌ను అడిగితే ప్రత్యేక సెల్ ఏర్పాటు చేశామని, అందులో దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. దీంతో ఎమ్మెల్యే గ్యాస్ పైసలు బకాయిలు మొత్తం ఒకేసారి పడుతాయని మహిళలకు సర్దిచెప్పారు.